# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 09 శనివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 111

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## సీఎంకు దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలి.



బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్.

హైదరాబాద్ లో ఇళ్ళు కూల్చి నల్గొండ నుండి పాదయాత్రని విమర్శ.

2లో



ఎవరు అడ్డొచ్చినా

పూర్తి చేసి తీరుతాం

పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రలో సీఎం రేవంత్‌రెడ్డి

అడ్డంకులు సృష్టిస్తే ఊరుకోబోమని భారాస, భాజపా నేతలకు హెచ్చరిక

జనవరిలో వాడపల్లి నుంచి మరో పాదయాత్ర చేపడతానని వెల్లడి

# మూసీ ప్రక్షాళన ఆగదు

నల్గొండ: ఎవరు అడ్డొచ్చినా.. ఆగేది లేదని.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దీనికి అడుగడుగునా అడ్డుపడుతున్న వారికి సవాల్ విసురుతున్నానన్నారు. నల్గొండ-వికారాబాద్-రంగారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలు, కమ్యూనిస్టులు, మేధావులు, ప్రతి ఒక్కరూ అండగా నిలబడి మూసీ ప్రక్షాళనకు మద్దతిస్తే ఎన్ని అడ్డంకులు వచ్చినా.. అనుకున్న పని పూర్తి చేస్తామన్నారు. 2025 జనవరి మొదటి వారంలో లక్షల మందితో కలసి నల్గొండ జిల్లా వాడపల్లి ప్రాంతం నుంచి మొదలుపెట్టి చార్మినార్ వరకు పాదయాత్ర చేస్తానని పేర్కొన్నారు. తనకు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి, సంగెం శివయ్యల ఆశీస్సులు ఉన్నాయన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 'మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్ర'లో సీఎం మాట్లాడారు. అంతకు ముందు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య(ఆలేరు), మందుల సామేల్ (తుంగతుర్తి), బాలునాయక్(దేవరకొండ), వేముల వీరేశం(నకిరేకల్), మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం)లతో కలిసి గ్రామంలోని భీమలింగం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాదయాత్ర చేపట్టారు. సంగెం కూడలిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

**విషంగా మారిన మూసీ**

"గతంలో మూసీలో రూపాయి నాణెం వేస్తే కనిపించేది. అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషంగా మారింది. మూసీ ప్రజలు గీత కార్మికులు సేకరించే కల్లు తాగలేరు. మత్స్యకారులు పట్టే చేపలు, రైతులు పండించే పంటలు తినలేరు. మహిళలు గర్భం దాల్చితే అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారు. జపాన్ దేశంలోని హిరోషిమా- నాగసాకిపై వేసిన అణుబాంబు ప్రభావం కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ తయారైంది. దీని కాలుష్యం వల్ల ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటలు పండే పరిస్థితుల్లేవు.

# సమగ్ర కుటుంబ సర్వే..



హైదరాబాద్: రాష్ట్రంలో రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభం కానుంది. కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాల కోసం స్వగ్రామంలోని ఇల్లు వదిలి... దూరప్రాంతాల్లోని పట్టణాలు, నగరాల్లో నివసించే వారికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే గణకుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకునే అవకాశమిచ్చింది. ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అపోహ వద్దని రాష్ట్ర ప్రణాళికశాఖ సూచించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ తెలపాలి. ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం వంటివి అందుబాటులో ఉంచుకుంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు.

ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు సర్వే ఈనెల 6 నుంచి 8 వరకు పూర్తిచేశారు. ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించడంతో వీటి నంబర్ల నమోదుకు బుధ, గురు, శుక్రవారాల వరకు ప్రభుత్వం సమయం ఇచ్చింది. ఇంకా పట్టణాలు, నగరాల్లో అక్కడక్కడా కొన్ని ఇళ్లు మిగిలాయి. వాటి వివరాల నమోదు శనివారం పూర్తిచేస్తారు. వీటి ఆధారంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదును ఈనెల 9 (శనివారం) నుంచి నెలాఖరులోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉన్నాయని, అన్ని ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించినట్లు ప్రణాళికశాఖ తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 28,32,490 కుటుంబాలు ఉండటంతో

**ఎక్కడుంటే అక్కడే వివరాలు చెప్పొచ్చు**

**రాష్ట్రంలో రెండోదశ సమగ్ర కుటుంబ సర్వే శనివారం ప్రారంభం కానుంది. కుటుంబ వ్యక్తిగత వివరాలను గణకులు(ఎన్యూమరేటర్లు) సేకరిస్తారు.**



2లో..

## ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు

# ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ



హైదరాబాద్: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావుచదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.



2లో..

## ఎట్టకేలకు మహిళా అఘోరీకి ఆలయంలోకి అనుమతి



# నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

**ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు**

**కంబోడియా తరలించి**

**సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని**

**హైదరాబాద్:** తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.



2లో..

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

మహా ప్రచారంలో ప్రధాని మోడీ

# ప్రభుత్వ పాలన తీరు మారడం లేదు

**గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం : మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్: గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఇప్పటికీ అదే నిర్లక్ష్యం, అదే అలసత్వం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటన గడిచి 24 గంటలు కూడా కాకముందే, మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆసుపత్రికి చేరుకున్న పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు సరైన వైద్యం అందించలేని దుర్మార్గ దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడి తప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్మల్, వాంకిడి, మంచిర్యాల గురుకులాల్లో ఇప్పటి వరకు మొత్తం 94 మంది ఆసుపత్రుల పాలవ్వగా, ఇంద్రవెల్లి, నిర్మల్ గురుకులాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఇంకా అలాగే ఉందని.. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఏండ్ల నుంచి వస్తున్న కాంగ్రెస్ పాలన మార్క్ అయితే, ఇప్పుడు నేను పోను బిడ్డో గురుకుల పాఠశాలకు అనేది కాంగ్రెస్ సర్కారు నయా మార్క్ గా మారిందని ఎద్దేవా చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పతనమవుతున్న గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఐక్యంగా "హక్కులు" సాధించుకుందాం.





**ఆసుపత్రులకు ఉన్నట్టు ప్రైవేట్ పాఠశాలపై దాడులు అరికట్టడానికి చట్టం ఉండాలి.**

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి.**

**ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.**

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడుగా కొడాలి కిషోర్.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, నవంబర్ 8:**



ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఐక్యంగా పోరాడి, హక్కులు సాధించుకోవాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆసుపత్రులకు ఉన్నట్టు ప్రైవేట్ పాఠశాలపై దాడులు అరికట్టడానికి చట్టం ఉండాల్సిన అవసరం ఉందని, కొన్ని విద్యార్థి సంఘాల ఆగడాలు పెరిగి పోయాయని అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ట్రస్మా జనరల్ బాడీ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎన్ రెడ్డి మాట్లాడారు. గతంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు గౌరవం ఉండేది కాదని, 2003 సంవత్సరంలో ట్రస్మా ఏర్పాటుతో మనందరి ఐక్యత వల్ల మనకంటూ సమాజంలో గౌరవం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ టీచర్లకు సమానంగా, ప్రైవేట్ విద్యా సంస్థల్లో టీచర్లు విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పుతున్నారని అన్నారు. అందువల్ల ప్రైవేట్ టీచర్లను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. బడ్జెట్ పాఠశాలల సమస్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసివినతి పత్రం అందించామని అన్నారు. సిఎం సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థి సంఘాల ఆగడాలపై వారిని అరికట్టేందుకు రాష్ట్ర డిజిపిని కూడా కలిసి వినతిపత్రం అందివ్వడం జరిగిందన్నారు. అలాగే ప్రవేట్ పాఠశాలల్లో పనిచేసే ఆయాలు, డ్రైవర్లు, అటెండర్లు, వాచ్మెన్ లకు వారి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం లేని వారికి అర్హులను గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రస్మా నూతన కార్యవర్గం చేతప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, బాపిరెడ్డి, యాదిరెడ్డి, రాంచందర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రస్మ నూతన కార్యవర్గం ప్రమాణం. జిల్లా గౌరవాధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ రెడ్డి, అధ్యక్షుడిగా కిషోర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా సత్యనారాయణ, ముఖ్య సలహాదారుగా దిగంబర్ రావు, కన్వీనర్ గా రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, రమేశ్, ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులుగా ప్రవీణ్, సురేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కార్తీక్, రాజేశ్వర్ గౌడ్, సభ్యులుగా ప్రసన్నకుమారి, కృష్ణవేణి, హనుమంతరావు ఎన్నికయ్యారు.

ట్రస్మా జిల్లాఅధ్యక్షుడు కొడాలి కిషోర్ కు ఘనంగా సన్మానం.

ట్రస్మా జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన బోధన్ కు చెందిన కొడాలి కిషోర్ ను రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే బోధన్ కు చెందిన జర్నలిస్ట్ లు, వివిధ ప్రైవేట్ పాఠశాల యజమానులు కిషోర్ కు అభినందలు తెలిపారు.

## ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## ఎట్టకేలకు మహిళా అఘోరీకి ఆలయంలోకి అనుమతి

అమరావతి : శ్రీకాళహస్తిలో మహిళా అఘోరీ దిగంబరంగా ఆలయంలోకి వెళ్లేందుకు యత్నించి హల్‌చల్ చేసింది. ఎట్టకేలకు వస్త్రాలు ధరించి శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకునేందుకు అంగీకరించారు. దీంతో పోలీసుల బందోబస్తు నడుమ దర్శనం ముగించుకుని క్షేత్రాన్ని విడిచి వెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. కొద్దిరోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటూ వస్తున్న మహిళా అఘోరీ (నాగ సాధువు) గురువారం నాడు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తికి వచ్చారు. దిగంబరంగా ఆలయంలోని శివయ్య గోపురం గుండా లోపలికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో ఆమెను మహానందీశ్వరుడి ప్రతిమ సమీపంలో భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దుస్తులు లేకుండా ఆలయంలోకి అనుమతించేది లేదని సిబ్బంది సూచించారు. దీంతో భద్రతా సిబ్బందితో ఆమె వాగ్వాదానికి దిగారు. తనను ఎలాగైనా దర్శనానికి పంపాల్సిందేనని పోలీసులతో గొడవకు దిగారు. ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మార్పణ చేసుకునేందుకు కూడా యత్నించారు. దీంతో పట్టణ పోలీసులు, ఆలయ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బలవంతంగా ఆమెకు వస్త్రాలు చుట్టి.. ఆలయ అంబులెన్స్‌లో మహిళా భద్రతా సిబ్బందితో బందోబస్తుగా తమిళనాడు పరిధిలోని ఆరంబాకంలో వదిలిపెట్టారు. అయితే గురువారం రాత్రి 8.30 గంటల సమయంలో మళ్లీ మహిళా అఘోరి శ్రీకాళహస్తికి వచ్చారు. సంప్రదాయ దుస్తులను ధరించి వస్తేనే దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు నచ్చజెప్పారు. ఎట్టకేలకు ఎర్రని వస్త్రంతో శరీరాన్ని కప్పుకుని.. కపాల మాలలు తీసి వేసి ఆలయంలోకి వెళ్లేందుకు సుముఖత చూపించారు. దీంతో పోలీసు బందోబస్తు నడుమ అఘోరీ శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్నారు.



## సమగ్ర సర్వేతో సామాజిక వివక్ష రూపుమాపు

హైదరాబాద్ : హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్‌పేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్‌పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, పుల్లా నారాయణ స్వామి, పులిజగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు.

## సీఎంకు దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలి.

**బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్.**

**హైదరాబాద్ లో ఇళ్ళు కూల్చి నల్గొండ నుండి పాదయాత్రని విమర్శ.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, నవంబర్ 8:**



సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలని బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఇళ్ళు కూల్చి నల్గొండ నుండి పాదయాత్ర చేస్తున్నాడని విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడారు.

ఒక్క రోజైన అయినా రాష్ట్ర ప్రజలకు గుర్తుండిపోయేలా ఏదైనా ఉపయోగపడె మంచి పని చేస్తారని భావిస్తే, మూసి పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టరన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశారని పాదయాత్ర చేస్తున్నారా, లేక రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇండ్లు ఏమి ఇచ్చారని పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు.మూసి పరివాహక ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకొని కట్టుకున్న ఇళ్లను హైదరాబాద్ లో కూల్చి, నల్గొండలో పాదయాత్ర చేసి ఎవరిని ఓదార్చుతారని అన్నారు. దమ్ముంటే రేవంత్ సర్కార్ హైదరాబాద్ లో కూల్చిన ఇళ్ళ దగ్గర నుండి పాదయాత్ర మొదలు పెట్టలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మూసి ప్రజలు పూలతో స్వాగతం పలుకుతారో, చెప్పులతో, చీపీర్లతో స్వాగతం పలుకుతారో ప్రభుత్వానికి తెలిసోస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇళ్లకు అనుమతులు ఇచ్చి, కరెంటు బిల్లు, ఇండ్ల బిల్లు అన్ని రకాల బిల్లులు కట్టించుకొని ఇప్పుడు అవి అక్రమాలు అని కూల్చడం దుర్మార్గం అన్నారు. అసలు మూసి మురికి కూపంగా మారడానికి 50 ఏళ్ల మీ కాంగ్రెస్ పాలన కాదా అని అన్నారు.మూసి ప్రక్షాళనకు బిజెపి నాయకులు వ్యతిరేకం కాదని, ప్రక్షాళనతో పేదల ఇళ్ళు కూల్చాడానికి వ్యతిరేకం అని అన్నారు. ప్రక్షాళన పేరుతో మీరు లక్ష కోట్లు దోచుకుంటాం అంటే దానికి మేము వ్యతిరేకం అని అన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని పరిపాలన చేయాలనీ, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ, రైతు రుణమాఫీ తో పాటు హామీలన్ని అమలు చేయాలనీ అన్నారు. లేదంటే ప్రజాగ్రహానికి గురి కావల్సి వస్తుందని హెచ్చరించారు.

## మండిపోతున్న వంటనూనెలు

**హైదరాబాద్ :** వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 110-115 లకు ఉండగా ప్రసుత్తం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ఫ్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల నుంచి రూ. 210 ల వరకు, పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతే కాకుండా 15 లీటర్ల సన్‌ఫ్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాలనుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు.

నూనె గింజలు, పామాయిల్ పంటల సాగును సబ్సిడీతో ప్రోత్సహించాలి మన దేశం 95 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది.

కారణం మనదేశంలో రైతులు నూనె గింజలను పండించకుండా పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలను మాత్రమే పండిస్తున్నారు. నూనె గింజలకు మద్ధతు ధర ఎక్కువగా నిర్ణయించి, రైతులకు విత్తనాలను, ఎరువులను సబ్సీడీపై అందించి నూనె గింజలు, పామాయిల్ సాగును ప్రోత్సహిస్తే ధరలు ఇక్కడ తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే నూనెల ధరలను నియంత్రించ లేము. నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుంది. ప్రభుత్వాలు ఇకనైనా నూనె గింజల సాగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి.

# తెలంగాణ బియ్యంకు మంచి పేరుంది.

## - పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 8:**




తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన రాష్ట్రంలో పండించే ధాన్యం కు మంచి పేరు ఉందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 51,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ పత్రాలు అందజేశారని, గోనె సంచులు సమస్యలు లేవని తెలిపారు.

**ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటుచేయడం జరిగిందని, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు.**

జిల్లా లోని రైస్ మిల్లర్లు మాట్లాడుతూ, రైతులను కాపాడుతూ, మరోప్రక్క ఇండస్ట్రీని కాపాడుకుంటున్నమని తెలిపారు. జిల్లాను రోల్ మోడల్ గా చేస్తామని అన్నారు. ధాన్యం నిల్వకోసం అవసరమైన గోదాములు, స్థలం ఉందని తెలిపారు. అనంతరం సదాశివనగర్ లోని కొనుగోలు కేంద్రాన్ని, బిక్నూర్ మండలం జంగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ , అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, రైస్ మిల్లర్లు, ఆయా కేంద్రాల ఇంచార్జీలు, రైతులు, పాల్గొన్నారు.

# విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి.

## - పిడిఎస్ యూ పిలుపు.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 8:**

విద్యారంగ సమస్యలపై విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోటగల్లి గర్ల్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం పి.డి.ఎస్.యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం 50 ఏండ్ల కాలంలో శాస్త్రీయ విద్యావిధానం , అసమానతలు లేని సమాజం కోసం, విద్యారంగ సమస్యలపై పోరాడుతూ అనేకమంది విద్యార్థి రత్నాలు అమరవీరులయ్యారని అన్నారు. సమాజంలో నేడు మహిళలకు రక్షణ లేదని, నిత్యం మహిళల పై దాడులు జరుగుతున్నాయని, విద్యార్థినిలు ప్రతి చోటా ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. స్కాలర్షిప్ ల కోసం, ర్యాగింగ్ వ్యతిరేకంగా, జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం అమలు కోసం , మహిళా డిగ్రీ కళాశాల కోసం , జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# రామాయణం, రాజ్యాంగమే మాకు ఆదర్శం.





**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త.**

**విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను అలవరుచుకోవాలని పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 8:**

వాల్మీకి రాసిన రామాయణం, అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మాకు ఆదర్శం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త అన్నారు. రామాయణాన్ని, రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ ముద్దుకు నడుస్తుందని పేర్కొన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన వాల్మీకి జయంతి ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమస్త మానవాళికి శ్రీరాముని జీవిత చరిత్ర ఆదర్శం అని, శ్రీరాముని జీవనయానమే రామాయణం అన్నారు. ఆ మహాగ్రంధమే లేకుంటే రాముడేవరో మనకు తెలిసేది కాదని, అలా తెలిసేలా రామాయణ గ్రంధాన్ని రచించిన మహాపురుషుడు వాల్మీకి అన్నారు.

విద్య అనేది ఒక విలువైన సంపద అని, విద్యతో పాటు వినయం, విధేయత చాలా ముఖ్యం అని అన్నారు. ఎడ్యుకేషన్, హార్డ్ వర్క్, డెసిప్లైన్ ఈ మూడు విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు వివిధ క్రీడా, సాంస్కృతిక, కళ రంగాలలో కూడా రాణించాలని అన్నారు, అటువంటి నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులు భవిష్యత్తును ఉన్నత లక్ష్యం చేరుకునేలా, ఈ దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.

విద్యతో పాటు మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవాటు చేసుకొని, వాటిని ఆచరిస్తూ భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం వివిధ పోటిల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, దేవర్ సంజు, పవర్ సాయినాథ్, బోత్ శేఖర్ ముత్యాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టం" సీఈఓ సిరిగాధ ప్రసాద్ కు సన్మానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 8:**

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆద్వర్యంలో చట్టం సీఈవో సిరిగాధ ప్రసాద్ ను అధ్యక్షుడు లయన్ కొడాలి కిషోర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో స్కూల్, కాలేజీల వ్యవస్థ పై కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు చూపేందుకు కృషి చేసిన చట్టం టివి, చట్టం దినపత్రిక యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. అంతే కాకుండా కాలేజి యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలను సమాజానికి పరిచయం చేయడం సంతృప్తిగా ఉందని అన్నారు.

# డైమండ్ జూబ్లీ వేడుకలకు "సత్యశోధక్" విద్యార్థులు.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 8:**



హైదరాబాద్ లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 8 నుండి జరిగే స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ 'డైమండ్ జూబ్లీ వేడుకల'కు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 16మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న 75 వసంతాల స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపన దినోత్సవ 'డైమండ్ జూబ్లీ వేడుకల'కు నిజామాబాద్ జిల్లా నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె సాల్మన్, గైడ్ కెప్టెన్ వనిత ఆధ్వర్యంలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన 8మంది స్కౌట్స్ డి. శ్రీనాథ్, పి. వర్షిత్, ఎ. శ్రీకాంత్ జి. కార్తీక్, జి. అద్వైత్ రెడ్డి, ఆర్. శ్రీశాంత్, యం. శ్రీవర్ధన్, ఎ. రమనీష్ వెళ్ళనున్నారు. అలాగే 8మంది గైడ్స్ సి.ఎచ్. కృతిక, బి. భవ్యశ్రీ, డి. శ్రీజ, యన్. స్నితిక, బి. నిధి, బి. పల్లవి సి.ఎచ్. ప్రణవి, జి. సంవిధలు కలర్ పార్టీ, క్యాంప్ క్రాఫ్ట్, భౌతిక ప్రదర్శన మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్ర స్థాయి డైమండ్ జూబ్లీ వేడుకలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె సాల్మన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అభినందిస్తూ విద్యార్థులు వివిధ విభాగాలలో చక్కని ప్రతిభానైపుణ్యలను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, గైడ్ టీచర్ వనిత, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బండారి గ్రూప్ విజయలక్ష్మి" ఆసుపత్రిలో అన్నదానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 8:**



నగరంలోని ఖలీల్ వాడిలో గల బండారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్ శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రసూతి స్త్రీ వైద్య సంతాన సాఫల్య లాప్రోస్కోపి కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజ్మెంట్ భోజన్న మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం తమ ఆస్పత్రి ఆవరణంలో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు ఓపి సేవలు ఉచితంగా చూడబడుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రతి శుక్రవారం తమ ఆస్పత్రి ఆవరణంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఆస్పత్రిలో ఇన్ పేషెంట్లో ఉన్న వారి బంధువులతో పాటు ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆస్పత్రిలో అన్ని రకాల వసతులు, అధునాతన వైద్యం అందిస్తున్నామని అన్నారు. కోత లేకుండా, నొప్పి లేకుండా, మత్తు అవసరం లేకుండా, శస్త్ర చికిత్స (సర్జరీ) లేకుండా, మహిళల యొక్క అన్ని సమస్యలకు లేజర్ చికిత్స అందిస్తున్నామన్నారు.

# డిగ్రీ టైం టేబుల్ విడుదల.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, నవంబర్ 8**

తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు టైం టేబుల్ విడుదల చేశారు. సి బి సి ఎస్ - బిఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ, బిసిఎ, ఒకటవ, మూడవ, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ బ్యాక్లాగ్( 2020 నుండి 2023) బ్యాచ్ విద్యార్థులకు మాత్రమే.


ఈ పరీక్షలు ఈ నెల 24 నుండి ఉంటాయని పరీక్షల నియంత్రణ అధికారిని ఆచార్య ఎం. అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

# టియు వసతి గృహాలను తనిఖీ చేసిన చీఫ్ వార్డెన్.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, నవంబర్ 8**

తెలంగాణ విశ్వ విద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి ఆదేశాల మేరకు బాలుర పాత, కొత్త వసతి గృహాలను చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డెన్ డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్ లు కలిసి శుక్రవారం తనిఖి చేశారు. ఈ సందర్భంగా వారు రెండు వసతిగృహంలోని విద్యార్థులను మెస్ కమిటీలతో మీటింగ్ ఏర్పాటు చేసి, వారి యొక్క ప్రధానమైన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. చీఫ్ వార్డెన్ మహేందర్ రెడ్డి హాస్టల్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, సమయ పాలనతో పాటు హాస్టళ్లను శుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ బాలుర వసతి గృహాల సంబంధించిన మెస్ కమిటీ సభ్యులు, కేర్ టేకర్స్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల
# పుష్ప.2 ఇక రచ్చరచ్చే

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






## ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్
# ఫస్ట్‌లుక్ రిలీజ్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

# కియారా అద్వానీ హొయలు



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు

అధికారికంగా ప్రకటించిన హొంబలే ఫిల్మ్స్ ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హొంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది . ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.



# ఎవరూ సపోర్టు చేయరు
## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్



నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఏదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఏదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు.

# నిన్ను బతకనివ్వం
## సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్



సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన వరుస బెదిరింపు కాల్స్ ఇబ్బంది పెడుతున్నాయి. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. ఇంతకీ వాళ్ళు ఏమన్నారంటే.. సల్మాన్ ఖాన్-లారెన్స్ బిష్ణోయ్ ఈ చర్చ దేశంలో సంచలనం సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే చాలా మంది రెండు వర్గాలుగా చీలిపోయి కొందరు సల్మాన్‌కి మరికొందరు బిష్ణోయ్ గ్యాంగ్‌కి సపోర్ట్ చేస్తున్నారు. అయితే సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలిని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. అయితే మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు. కాగా, బాబా సిద్ధిఖీ, షారుఖ్, సల్మాన్‌ల మధ్య మంచి స్నేహం ఉంది.